బోన్ మ్యారో మార్పిడి కేంద్రంగా హైదరాబాద్



సాక్షి, సిటీబ్యూరో: బోన్ మ్యారో కేంద్రంగా హైదరాబాద్ అవతరిస్తోందని కిమ్స్ వైద్యుడు తోట నరేంద్రకుమార్ తెలిపారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రారంభించి పదేళ్లు అయింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు బోన్ మ్యారో మార్పిడికి రాయవెల్లూరులోని సీఎంసీ, ముంబైలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. హైదరాబాద్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. వైద్య రంగంలో ప్రపంచంతో పోటీ పడుతున్నామని తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (బీఎంటీ) విషయంలో కిమ్స్ ఆస్పత్రి గణనీయమైన లక్ష్యాలను ఛేదించిందన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమించామని తెలిపారు. గడిచిన పదేళ్లలో 150 మందికిపైగా బీఎంటీ చికిత్సలు అందించామని వివరించారు. సికిల్ సెల్ ఎనీమియా, థలసేమియా, ఎప్లాస్టిక్ ఎనీమియా వంటి కేసుల్లో అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. ఒక్క భారత దేశానికే కాకుండా ఆఫ్రికన్, గల్ఫ్ దేశాల బాధితులకు చికిత్సలందించామన్నారు. అనంతరం బీఎంఆర్ చికిత్స చేయించుకున్న బాధితులు, మూల కణాలను అందించిన దాతలను సత్కరించారు. కిమ్స్ ఎండీ భాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ



మిలాద్ ఉన్ నబీ కార్యక్రమంలో కోట నీలిమ

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ బోయిగూడ ఎంసీహెచ్ క్వార్టర్స్ ముస్లిం బస్తీలో శుక్రవారం ఈద్ మిలాద్ ఉన్నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ముస్లింలు ఈద్ మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజహితం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్ జహంగీర్, షేక్ ముక్రమ్, అక్బర్, జమీర్, శాబుద్దీన్, జావీద్, అస్రమ్, అబ్బాస్, నాగభూషణం పాల్గొన్నారు.

అమీర్‌పేట: మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ అన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని శుక్రవారం అమీర్‌పేటలో నిర్వహించారు. బీకేగూడ మసీదు వద్ద జరిగిన కార్యక్రమానికి కోట నీలిమ హాజరై అన్నదానం చేశారు.

నిమజ్జనోత్సవానికి వేళాయె.!

నేడు గంగమ్మ ఒడికి గణనాథులు

- సామూహిక నిమజ్జనం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి
- అన్ని శాఖల అధికారుల సమన్వయం
- పటిష్టమైన పోలీసు బందోబస్తు

సనత్‌నగర్: పదకొండు రోజుల పాటు ఘనంగా పూజలందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి చేరేందుకు సిద్ధమవుతున్నాడు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు మార్మోగుతుండగా యువత కేరింతల నడుమ పార్వతీసుతుడికి వీడ్కోలు చెప్పేందుకు సర్వదా సమాయత్తమయ్యారు. తల్లి గంగ చెంతకు పయనమై వెళ్లేందుకు లంబోదరుడు సిద్ధమవ్వగా, ఉత్సవ కమిటీ నిర్వాహకులు వీడ్కోలు పలికేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పలుచోట్ల స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు.

అన్ని శాఖల అధికారులతో సమన్వయం

నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరిపేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకుసాగుతున్నారు. అవసరమైన చోట వాటర్‌వర్క్స్ అధికారులు ఉచితంగా నీటి సరఫరా చేసేందుకు రెడీ అయ్యారు. అలాగే ఇప్పటికే జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వినాయక శోభాయాత్ర జరిగే రూట్‌మ్యాప్‌ల ఆధారంగా ఆయా రోడ్ల మరమ్మతులు పూర్తి చేశారు. అలాగే యూబీడీ అధికారులు నిమజ్జనానికి తరలే వినాయక విగ్రహాలకు అడ్డురాకుండా ఉండేలా చెట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియను పూర్తి చేశారు. ప్రధానమైన నిమజ్జన కొలనుల వద్ద వైద్య శిబిరాలను కూడా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో కొలువుదీరిన గణపతులను కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువుతో పాటు బోరబండ సున్నం చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు. కొన్ని చోట్ల చిన్న చిన్న విగ్రహాల నిమజ్జనం చేసేందుకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా బేబీపాండ్‌లను కూడా నిర్మించారు. మండపాల్లో కొలువుదీరిన వినాయకులను జియోట్యాగింగ్ చేశారు. దీంతో ఊరేగింపులను కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ప్రధానమైన నిమజ్జన ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని నియమించారు. ఏవైనా సమాచారం, ఫిర్యాదుల కోసం 100, లేదా సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ 94906 17132, బేగంపేట ఇన్‌స్పెక్టర్ 87126 60280 ఫోన్‌నెంబర్లలో సంప్రదించవచ్చు.

పకడ్బందీ ఏర్పాట్లు

కీలకమైన నిమజ్జన ఘట్టం సాఫీగా జరిగేందుకు పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ప్రధాన, అతి సున్నిత ప్రాంతాలపై ప్రధాన దృష్టిసారించి అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. మత ఘర్షణలకు ఎలాంటి ఆస్కారం లేకుండా రౌడీషీటర్లను ముందస్తుగా బైండోవర్లు చేశారు. అలాగే ఉత్సవ కమిటీల నిర్వాహకులతో పోలీసులు పలుమార్లు సమావేశమై శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండేలా హెచ్చరికలు జారీ చేశారు. శనివారం జరిగే నిమజ్జనోత్సవం సందర్భంగా సనత్‌నగర్, ఎస్సార్‌నగర్, బేగంపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

పోలీస్‌స్టేషన్ల వారీగా వినాయకుల వివరాలు..

అంశాలు	సనత్‌నగర్ పీఎస్	బేగంపేట
గణపతి మండపాలు	402	434
రౌడీషీటర్లు	13	40
బైండోవర్లు	13	32
విధుల్లో ఉండే సిబ్బంది	250	300
పికెట్లు	2	2
పుష్పింగ్ పార్టీలు	4	8
మొబైల్ వాహనాలు	4	5

చిలకలగూడ: భారీ సెట్టింగులు, విద్యుత్‌దీపాలు, పుష్పాలతో అలంకరించిన మండపాల్లో నవరాత్రులు విశేష పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి తరలి వెళ్లనున్నాడు. చిలకలగూడ మున్సిపల్ మైదానంలో నిమజ్జన ఏర్పాట్లు పూర్తయ్యాయి. మట్టి విగ్రహాల నిమజ్జనానికి బేబీపాండ్, పీటీపీతో రూపొందించిన పది అడుగుల భారీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా నీటి కుంటను ఏర్పాటు చేశారు. మూడు భారీ క్రేన్‌లు, సుమారు వంద మంది జీహెచ్‌ఎంసీ సిబ్బంది అందుబాటులో ఉంటారని అధికారులు తెలిపారు. ఠాణా పరిధిలో మొత్తం 800 మండపాలు ఏర్పాటు చేయగా, శనివారం 213 భారీ విగ్రహాలు నిమజ్జనానికి తరలనున్నట్లు చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సుమారు 300 మందితో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామని చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ తెలిపారు.

చిలకలగూడ మైదానంలో..

రెండు నీటి కుంటలు.. మూడు భారీ క్రేన్‌లు వందమంది జీహెచ్‌ఎంసీ సిబ్బంది



ట్యాంక్‌బండ్ చుట్టూ ఏర్పాటు చేసిన క్రేన్లు

వినాయక్ సాగర్‌కు వేలాది విగ్రహాలు

ట్యాంక్‌బండ్, పీపుల్స్‌ప్లాజా, నెక్లెస్ రోడ్డు ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 6 శనివారం జరిగే గణేశ్ నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధం చేశారు. వేలాది వినాయక విగ్రహాలు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్ (వినాయక్ సాగర్)కు తరలనున్నాయి. గణేశ్ నిమజ్జనోత్సవం కోసం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో సుమారు 38 క్రేన్లు ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్‌పై 15, నెక్లెస్ రోడ్డులో 14, ఎన్టీఆర్ మార్గ్‌లో 9 క్రేన్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆయా విభాగాలకు చెందిన అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ, విద్యుత్, ఆర్ అండ్ బీ, జలమండలి, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ భారీ ఏర్పాట్లు చేసింది.

రెండు మార్గాల గుండా విగ్రహాలు..

- రెండు మార్గాల గుండా సికింద్రాబాద్ వినాయక విగ్రహాలు ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు, పీపుల్స్ ప్లాజా రోడ్డు తరలిపోనున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, క్లాక్‌టవర్, ప్యాట్నీ చౌరస్తా ప్యారడైజ్, ఎంజీ రోడ్డు, రాణిగంజ్ చౌరస్తా, కర్బలామైదాన్, బుద్ధభవన్ నుంచి ట్యాంక్‌బండ్ హుస్సేన్‌సాగర్‌కు తరలిస్తారు. అదే విధంగా ముషీరాబాద్ చౌరస్తా, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, లిబర్టీ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలుతాయి.

ట్యాంక్‌బండ్‌పై షామియానాలు..

ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనోత్సవ కార్యక్రమం సాఫీగా సక్రమంగా జరగడానికి వీలుగా వివిధ ప్రభుత్వ విభాగాలు షామియానాలు ఏర్పాటు చేశాయి. ఎప్పటిప్పుడు ఏర్పాట్లను సమీక్షించడానికి వీలుగా జలమండలి, జీహెచ్‌ఎంసీ, హైడ్రా, విద్యుత్, ఆరోగ్యశాఖ తదితర విభాగాలు గూడారాలని ఏర్పాటు చేశాయి. పోలీసు శాఖ నుంచి భారీ వేదిక ఏర్పాటు చేశారు.

నిఘా నీడలో..

ఇందు కోసం భారీ ఎత్తున సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి పోలీసు ఉన్నతాధికారులు హుస్సేన్‌సాగర్‌లో జరిగే నిమజ్జనోత్సవాన్ని సమీక్షిస్తారు. నిమజ్జనోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు విద్యుత్ డీఈ సీహెచ్ బ్రహ్మానందం, ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, ఇన్‌స్పెక్టర్ రఘునాథ్, సెంట్రల్ జోన్ డీసీపీ కల్పవల్లి, గాంధీనగర్ డివిజన్ ఏసీపీ యాదగిరి, ఇన్‌స్పెక్టర్ బోస్ కిరణ్ చెప్పారు. నిమజ్జనోత్సవ శోభయాత్రలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



హిందూ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవంలో ఉపాధ్యాయులు



ఉపాధ్యాయులను సన్మానించిన ఆస్పత్రి వైద్యులు

రాంగోపాల్‌పేట్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఎస్వీఐటీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య లేనిదే సమాజం లేదని సూచించారు.

సనత్‌నగర్: హిందూ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ శ్యాంసుందర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎస్ త్రిపాఠి, ప్రిన్సిపాల్ రాధిక పాల్గొన్నారు.

అమీర్‌పేట: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ టీచర్స్ డేను పురస్కరించుకొని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో గురుదేవో భవ కార్యక్రమం నిర్వహించారు. అమీర్‌పేట ఆస్పత్రిలో 80 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

ఓయూకు రూ.20 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ బకాయిలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థులకు ఐదేళ్లుగా స్కాలర్‌షిప్ నిధులు విడుదలకావడం లేదు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు మంజూరు కావాల్సినవి రూ.20 కోట్ల స్కాలర్‌షిప్‌లు నిధులు పెండింగ్ ఉన్నాయి. ఓయూలో ఇటీవల జరిగిన కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరైనా పెండింగ్ నిధుల ప్రస్తావన రాకపోవడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఓయూ అంతర్గత నిధులు తగ్గడంతో భవిష్యత్‌లో హాస్టల్ మెస్‌ల నిర్వహణ, ఉద్యోగుల వేతనాలు, పెంచన్లకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని సిబ్బంది పేర్కొన్నారు.

మెరుగైన వైద్యం పొందండి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఎల్‌ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యం పొందాలని మాజీ మంత్రి, సనతనగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. శుక్రవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం పత్రాలను అందజేశారు. రాంగోపాల్‌పేట డివిజన్ రాణిగంజ్‌కు చెందిన హరికిషన్ కుమార్తె చికిత్స కోసం రూ1,10,000లు, బన్సీలాల్‌పేటకు చచెందిన అభిషేక్‌కు రూ.50 వేల చొప్పున ఆర్థికసాయం మంజూరైంది. లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పత్రాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీపతి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో సనత్‌నగర్ లడ్డూలు



లడ్డూలను దక్కించుకున్న రాజారెడ్డి, నవీన్‌కుమార్

సనత్‌నగర్: వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా హనుమాన్ దేవాలయం (సెవన్ టెంపుల్స్)లో విశేష పూజలందుకున్న వినాయకుడి లడ్డూ ధరలు రికార్డుస్థాయిలో పలికాయి. ఈఓ సత్యనారాయణనాయుడు సమక్షంలో శుక్రవారం లడ్డూల వేలం పాట నిర్వహించారు. శ్రీవిజయ గణపతి లడ్డూను రాజారెడ్డి, మమత దంపతులు రూ.1,95,000లకు దక్కించుకున్నారు. అలాగే శ్రీవరసిద్ధి వినాయక స్వామి లడ్డూను నవీన్‌కుమార్, శ్వేత దంపతులు రూ.2,50,000లకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత కొలను బాల్‌రెడ్డి, దేవాలయ ముఖ్య అర్చకులు పరాశరం రవీంద్రాచార్యులు, శ్రీనివాస్‌గౌడ్, అర్చకులు వెంకటేష్, రిపుంజయశర్మ, లక్ష్మయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ రేట్ల తగ్గింపు సంస్కరణలు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



బౌద్ధనగర్: కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువతకు మేలు చేసేలా జీఎస్టీ రేట్ల తగ్గింపు సంస్కరణలు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సీతాఫల్‌మండి అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకట్ల హరి, ప్రభుగుప్తా, నరేష్, అంబాల రాజేశ్వర్, నగరపు శ్యామ్, నీలి శీనుచ సంపత్, చోట ప్రభు, చిలుకల సురేశ్, కుమారస్వామి పాల్గొన్నారు.

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు శుక్రవారం భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఆకారం రమేష్, కీర్తి హర్షకిరణ్ అంబాల రాజేశ్వర్, ప్రభుగుప్తా తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్: పేద, మధ్యతరగతి కుటుంబాలకు లాభం చేకూర్చేలా జీఎస్‌టీ సంస్కరణలు తీసుకొచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి బీజేపీ నేతలు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. బీజేపీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు సిర్మనీ నరేష్‌ముదిరాజ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయానంద్, లింగంపల్లి నర్సింగ్‌రావు, వెల్లాల రామ్మోహన్, ఉమా, ఆకుల మహేశ్, క్రాంతికుమార్, సుధాకర్‌ముదిరాజ్, సత్యనారాయణ, అయిలయ్య, పవన్‌కుమార్, మురళికిషోర్, చంద్రకుమార్, అశ్వని, చిన్నమ్మ, మాధవి, లక్ష్మి, విశ్వనాథ్‌రెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

కోటేశ్వర్‌రెడ్డికి నివాళి



వట్టిపల్లి కోటేశ్వర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అమరావతి విద్యార్థులు

సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలోని అంబేడ్కర్ కూడలిలో శుక్రవారం అమరావతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు స్వర్గీయ వట్టిపల్లి కోటేశ్వర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి విద్యార్థులు నివాళులర్పించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్వర్గీయ కోటేశ్వర్‌రెడ్డి పేద విద్యార్థులకు అందించిన ఉచిత విద్యా సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమరావతి విద్యాసంస్థల నిర్వాహకులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు రూ.., కిలోల్లో.. టమాటా27, నల్లవంకాయ 40, పొడుగు వంకాయ 40, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 45, క్యాప్సికమ్ 50, పచ్చకాకర 32, పందిరి బీర 35, క్యాబేజీ 13, క్యారెట్ 41, దొండ 35, గుండుబీన్స్ 45, గింజ చిక్కుడు 50, గోకరకాయ 35, కీర 18, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 22, ఆలుగడ్డ 23.



లడ్డూను దక్కించుకున్న న్యాయవాది అప్పర ముతుముల



జై భవాని జై శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడు



వారాసిగూడలో వినాయక మండపంలో..



లడ్డును స్వాధీనం చేసుకున్న న్యాయవాది శ్రీకాంత్ యాదవ్

పార్వతీ తనయ ప్రణామం

వినాయక నవరాత్రి మహోత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో పోటాపోటీగా లడ్డూ వేలం పాటలు, అన్నదాన కార్యక్రమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయక మండపాలు సందడిగా మారాయి. ఆయా డివిజన్ల పరిధిలో పలుచోట్ల గణనాథులను నిమజ్జనానికి తరలించగా, మరికొన్ని చోట్ల నిమజ్జనానికి తరలించనున్నారు. – సికింద్రాబాద్ /కంటోన్మెంట్/సనత్‌నగర్ జోన్ల బృందం



మోడల్‌కాలనీలో నృత్యం చేస్తున్న చిన్నారులు



బేగంపేటలో కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి



కలాసిగూడలో గణనాథుడిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ కిరణ్మయి



సనత్‌నగర్‌లో వెల్లాల రామ్మోహన్



బౌద్ధనగర్‌లో గణపతిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి



బోయిగూడలో గణపతిని దర్శించుకున్న హైకోర్ట్ జడ్జి నర్సింగ్‌రావు, నార్త్‌జోన్ అదనపు డీసీపీ



ఇంద్రనగర్ కాలనీలో ..



బాలయ్యనగర్‌లో మర్రి శశిధర్‌రెడ్డి



హనుమాన్‌నగర్‌లో ..